# నమస్తే తెలంగాణ
# హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, శుక్రవారం 20 జూన్ 2025 | HYDERABAD




కేపీహెచ్‌బీ కాలనీలో ఇబ్బడిముబ్బడిగా హాస్టళ్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌లాంటి సమస్యలు తలెత్తడంతో తమ ప్రాంతంలో హాస్టళ్లు కట్టరాదని కాలనీవాసులు ఏర్పాటు చేసిన బ్యానర్

## రోడ్డు ఇలా.. వెళ్లేదెలా..!

వసంత్‌నగర్ నుంచి గోకుల్ చౌరస్తామీదుగా హైటెక్ సిటీ వెళ్లే దారిలో రోడ్డు అధ్వానంగా మారింది. రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు , స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపైన ఇసుకపేరుకుపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు.




కుబా కాలనీలో పర్యటిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

## ఎలా కూల్చివేస్తారో చూస్తా

ఇండ్ల కూల్చివేతలపై అత్యుత్సాహం ఎందుకు

హైడ్రా అధికారుల తీరుపై ఎమ్మెల్యే సబితారెడ్డి ఫైర్

కుబా కాలనీలో పేదల ఇళ్లకు నోటీసులు ఇవ్వడంపై ఆగ్రహం

IVలో

## పట్టణ ఆరోగ్యానికి కష్టాలు

అద్దె కష్టాలతో ఓపీ సేవలు బంద్

జవహర్ కాలనీలో స్థానికుల ఇక్కట్లు

చేతులెత్తేసిన వైద్యశాఖ అధికారులు

IIలో


ఓపీ సేవలు నిలిపివేయడంతో వేచి ఉన్న స్థానికులు



## యథేచ్ఛగా తవ్వుతున్నరు

రోడ్ల తవ్వకాలపై నిషేధానికి తూట్లు

అమలుకు నోచుకోని కమిషనర్ ఆదేశాలు

రహదారుల రిస్టోరేషన్‌లో జాప్యం.. ఇబ్బందుల్లో వాహనదారులు

IVలో



## గంటల కొద్ది రద్దీ!

ఉదయం 9 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు మాదాపూర్ లోని సైబర్ టవర్స్ చౌరస్తా నుంచి మైండ్ స్పేస్ వరకు, మైండ్ స్పేస్ నుంచి బయోడైవర్సిటీ చౌరస్తా వరకు వాహనాలు గంటల కొద్దీ నెమ్మదిగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో.. గురువారం సాయంత్రం 7 గంటలకు ఐటీ కారిడార్‌లో నెమ్మదిగా ప్రయాణిస్తున్న వాహనాలు. రోజూ ఇంటికి చేరుకునే క్రమంలో కేవలం ఐటీ కారిడార్‌ను దాటేందుకే ఐటీ ఉద్యోగులకు గంటకు పైగా సమయం పడుతుండడంతో విసుగెత్తి పోతున్నారు.

గ్రేటర్ రోడ్లపై ఐఆర్‌సీ (ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్) ప్రమాణాలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన రంబుల్ స్ట్రిప్స్‌తో నడుము, మెడ, మోకాళ్ల నొప్పులు, డిస్క్ అరుగుదలతో నరంపై ఒత్తిడి ఇలా అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే పౌరుల నుంచి తీవ్ర స్థాయిలో రంబుల్ స్ట్రిప్స్‌పై వ్యతిరేకత రావడం, నెటిజన్లు మండిపడుతుండడం దృష్ట్యా గ్రేటర్ రహదారులపై ఐఆర్‌సీ ప్రమాణాలు ఏ మేర ఉన్నాయి? రంబుల్ స్ట్రిప్స్ డెంజర్‌గా ఉన్నాయా? జీబ్రా క్రాసింగ్, పాదచారుల భద్రత ఇతర అంశాలపై జీహెచ్‌ఎంసీ ఇటీవల అధ్యయనం చేసింది. రంబుల్ స్ట్రిప్స్, సైనేజ్, మార్కింగ్‌లతో పాటు ట్రాఫిక్ సంబంధిత పనులపై అధ్యయనం చేసిన అధికారులు ఐఆర్‌సీ నిబంధనలు అనుసరించి స్టాండర్డ్ ఆపరేషనల్ ప్రొసిజర్ (ఎస్వోపీ)ను అమలు చేయాలని సూచించింది.



## ప్రమాణాల ప్రకారమే రంబుల్ స్ట్రిప్స్


### గ్రేటర్ రోడ్లపై తొలగిపోనున్న సమస్య

- ఐఆర్‌సీ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఏర్పాటు
- ఎక్కువ మందంతో వెన్నులో వణుకుపుట్టించిన వైనం
- రోడ్లపై అధ్యయనం చేసిన అధికారులు
- ఎస్వోపీని అమలు చేయాలంటూ కమిషనర్ తాజా ఉత్తర్వులు

సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ) : స్పీడ్ బ్రేకర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో వాటికి ప్రత్యామ్నాయంగా జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన రంబుల్ స్ట్రిప్స్ ప్రయాణికులకు వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్‌సీ) ప్రమాణాలను ఉల్లంఘిస్తూ ఇష్టారీతిన వీటిని ఏర్పాటు చేశారు. ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) మార్గదర్శకాల ప్రకారం, జాతీయ, రాష్ట్ర రహదారులపై రంబుల్ స్ట్రిప్స్ ఎత్తు 5 మిల్లీ మీటర్లు 300 మిల్లీ మీటర్ల వెడల్పు, 600 మిల్లీమీటర్ల స్పేస్, ఆరు స్ట్రిప్‌తో ఉండాలి. పోలీస్ శాఖ ఆదేశాలతో మేరకు చాలా చోట్ల రహదారులపై 10, 15 ఎంఎం మందంతో ఉన్నాయి. అడుగుకు ఒకటి చొప్పున ఒక్కో ప్రాంతంలో ఆరు స్ట్రిప్స్ మాత్రమే ఉండాలి. కానీ చాలా ప్రాంతాల్లో 7.5 నుంచి 10 మిల్లీమీటర్ల మందంతో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎక్కువ మందం, రెట్టింపు స్ట్రిప్స్‌తో కుదుపునకు గురవుతుండడంతో వాహనాలతోపాటు పౌరుల ఆరోగ్యం పాడవుతుందని, కార్యాలయాల్లో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లపై, ఎక్కువ సమయం కూర్చొని ఇతరత్రా పనులు చేసే వారిలో చాలామంది స్పాండిలైటిస్, వెన్నునొప్పి వంటి సమస్యలతో బాధపడుతుంటారని, ఇలాంటి వారికి రంబుల్ స్ట్రిప్స్‌తో ఇబ్బందులు మిగతా IVవ పేజీలో

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ IVలో



## నగరంలో డెంగీ కలకలం

20రోజుల్లో 12కేసులు నమోదు

విజృంభిస్తున్న దోమలు

నిద్రావస్థలో జీహెచ్‌ఎంసీ అధికారులు

సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): నగరంలో వానలు మొదలవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. గతం కంటే ఈసారి వారం పది రోజుల ముందే వర్షాలు కురవడంతో గ్రేటర్‌తో పాటు నగరంలో సాయంత్రం కాగానే దోమల దండయాత్ర మొదలవుతోంది. వర్షాల కారణంగా గాలిలో తేమ శాతం పెరగడంతో వాతావరణం కొంత చల్లబడింది. దీంతో జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలతో కూడిన సీజనల్ వ్యాధులు మొదలయ్యాయి. గడిచిన 20రోజుల్లో హైదరాబాద్ నగరంలోనే 12కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. ఈ కేసుల్లో అత్యధికంగా పాతబస్తీలోనే నమోదైనట్లు సమాచారం. వర్షాకాలం ప్రారంభానికి ముందే జీహెచ్‌ఎంసీలోని ఎంటమాలజి విభాగం అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టకపోవడంతో పరిస్థితి చేయి దాటే వరకు వచ్చింది. దోమల కారణంగా డెంగీ, మలేరియా, చికున్‌గున్య వంటి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. కరోనా అలజడి సమయంలో ఒకే లక్షణాలు కలిగిన డెంగీ కేసులు నమోదవడంతో మిగతా IVవ పేజీలో

## విద్యార్థుల భద్రత.. మన బాధ్యత

### ఫిట్‌నెస్ లేని బస్సులపై నిఘా పెట్టాలి : కలెక్టర్ హరిచందన దాసరి



అవగాహన సదస్సులో కలెక్టర్ హరిచందన, నగర సీపీ సీవీ ఆనంద్

సిటీ బ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలో భద్రత లేని బస్సులపై నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్ హరిచందన దాసరి అధికారులకు సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో విద్యార్థుల భద్రతపై పాఠశాల యాజమాన్యం, సంబంధిత శాఖలు నిర్వహించే బాధ్యతపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులపై శ్రద్ధ చూపాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దీన్ని సామాజిక మిగతా IVవ పేజీలో

## స్కూల్ బస్సులు.. ఎంత సేఫ్!

- మద్యం మత్తులో వాహనాల డ్రైవర్లు
- నిబంధనలు పాటించని విద్యాసంస్థలు
- ఆర్టీఏ అధికారుల సూచనలు బేఖాతర్
- ఫిట్‌నెస్ పరీక్షకు రాని 3వేల బస్సులు




**సిటీబ్యూరో, జూన్ 19 (నమస్తే తెలంగాణ) :**

బడిపిల్లల ప్రాణాలు డ్రైవర్లచేతుల్లో ఉన్నాయడనంలో ఎలాంటి సందేహం లేదు. విద్యాసంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం తాగి నడిపిస్తున్నారు. ఈ నిర్లక్ష్యం పిల్లల ప్రాణాలతో చెలగాటలాడమే అవుతుందని తల్లిదండ్రులు విద్యాసంస్థల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీఏ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా విద్యాసంస్థలు చెలరేగిపోతున్నాయి. గ్రేటర్‌లో 13,502 విద్యాసంస్థల బస్సులు ఉన్నాయి. హైదరాబాద్‌లో 1247, మేడ్చల్ మల్కాజిగిరిలో 6058, రంగారెడ్డిలో 6197 బస్సులు ఉన్నాయి. వీరికి ఆర్టీఏ ప్రతి స్కూల్ ప్రారంభానికి ముందు రోడ్ సేఫ్టీ, డ్రైవర్ల నియామక సామర్థ్యం, ప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, బస్సు కండీషన్, ఆ బస్సుపై ఉండాల్సిన మిగతా IVవ పేజీలో

## కాంగ్రెస్ కార్పొరేటర్ దౌర్జన్యం

### అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌పై దాడికి యత్నం

కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అనుచరులను

అరెస్ట్ చేయాలని ఉద్యోగుల డిమాండ్

జూబ్లీహిల్స్, జూన్ 19: జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బాలరాజ్‌పై దౌర్జన్యం చేసిన రహ్మత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అతని అనుచరులను అరెస్ట్ చేయాలని జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. కార్పొరేటర్.. తన అనుచరులతో కలిసి ఏఎంసీ బాలరాజ్‌పై దాడికి యత్నించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం ఎదుట గురువారం ఉద్యోగులు, సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు, సిబ్బంది సర్కిల్ కార్యాలయం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తాను ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరు కాలేదని ఏఎంసీ బాలరాజ్‌పై కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అతని అనుచరులు వీరంగం సృష్టించిన విషయం తెలిసిందే. డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా సమక్షంలో ఏఎంసీ బాలరాజ్‌పై దాడికి యత్నించడంతోపాటు బెదిరింపులకు పాల్పడ్డారు. మిగతా IVవ పేజీలో


యూసుఫ్‌గూడ జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది


రైతు భరోసా అందించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

## మేడ్చల్ రైతులకు అందని భరోసా

- మేడ్చల్ జిల్లాలో ఒకే మండలానికి రైతు భరోసా
- కీసరలో అన్నదాతల ఆగ్రహం
- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

మేడ్చల్/కీసర జూన్19 (నమస్తే తెలంగాణ): రైతులందరికీ రైతు భరోసా అందించకపోతే ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నదాతలు హెచ్చరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒకే మండలానికి రైతు భరోసాను వర్తింపజేశారని మిగతా మండలాల రైతులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. కీసరలోని ప్రధాన చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు ఆందోళన చేశారు. జిల్లాలోని రింగ్ రోడ్డు సమీపంలోని భూములున్న ఏ ఒక్క రైతుకు రైతుభరోసా అందకపోడతో గురువారం జిల్లా కలెక్టరేట్ మను చౌదరిని రైతులు కలిశారు. జిల్లాలోని మేడ్చల్, శామీర్‌పేట్, కీసర, ఘట్‌కేసర్, దుండిగల్, కుత్బుల్లాపూర్, అల్వాల్ మండలాలకు చెందిన రైతులకు రైతు భరోసా జమ కాలేదని డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి కలెక్టర్‌కు వివరించారు. మూడుచింతలపల్లి మండలానికి మాత్రమే 4,624 మంది రైతులకు మాత్రమే పరిమితం చేశారని ఆరోపించారు. రైతు భరోసాను రైతులందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందజేశారు.

### పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనట్లయితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డీసీఎంస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లాలో 45,067 ఎకరాల విస్తీర్ణంలో 49,727 మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని దీనికి రూ. 27 కోట్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. రెండు రోజుల్లో రైతు భరోసా ఖాతాల్లో జమ చేయకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తామని తెలిపారు.